క్లుప్తంగా

అధికారంలోకి రాగానే గ్యారంటీ స్కీంలు అమలు



కాంగ్రెస్‌లో చేరిన పలువురు యువత

నిర్మల్‌చైన్‌గేట్: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ స్కీంలు అమలు చేస్తామని డీసీసీ అధ్యక్షుడు, నిర్మల్ నియోజకవర్గ అభ్యర్థి కూచాడి శ్రీహరిరావు అన్నారు. సారంగాపూర్ జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, స్వర్ణ గ్రామ సర్పంచ్ ఆదిల్, పొట్యా(బండరేవు తండా) గ్రామ సర్పంచ్ జాదవ్ సురేఖబాయ్ కైలాష్, లింగాపూర్ తండా పవార్ రవీందర్, రాంసింగ్ తండా జాదవ్ నెహ్రూ, సిర్పల్లి తండా రాథోడ్ భరత్, దుప్యా తండా మధుకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు శనివారం కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ పార్టీవి మాటలు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించి 60 ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని కోరారు. దొరల పాలన నుంచి తెలంగాణ విముక్తి లభించాలంటే ప్రజాస్వామ్య ప్రభుత్వం కాంగ్రెస్ రావాలన్నారు.

అగ్నివీర్‌కు ఎంపికైన విద్యార్థికి సన్మానం



వినేశ్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్

లక్ష్మణచాంద: కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన అగ్నివీర్ ద్వారా మాన్పూరి వినేశ్ సైన్యానికి ఎంపికయ్యాడు. మండలంలోని రాచాపూర్ గురుకుల కళాశాలలో ఇంటర్ చదివిన వినేష్ ఒడిశా రాష్ట్రంలోని ఐఎన్ఎస్‌లో శిక్షణ కోసం నవంబర్‌లో వెళ్లనున్నాడు. కళాశాలలో శనివారం వినేష్‌ను ప్రిన్సిపాల్ సంతోష్ అధ్యాపకులు సన్మానించారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలన



రేవోజీపేటలో పోలింగ్ కేంద్రంలో ర్యాంప్‌ను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో సుధీర్‌బాబు

దస్తురాబాద్: మండలంలోని ఆకొండపేట, మున్యాల, దస్తురాబాద్, రేవోజీపేట, బుట్టపూర్ పోలింగ్ కేంద్రాలను జెడ్పీ సీఈవో సుధీర్‌బాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెలలో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రతీ కేంద్రంలో విద్యుత్, మరుగుదొడ్లు, తాగునీరు, ర్యాంపు ఏర్పాటు, దివ్యాంగులకు వీల్ చైర్ అందుబాటులో ఉంచాలన్నారు. తహసీల్దార్ జకీర్, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఆర్ఐ గంగన్న, కార్యదర్శులు ఉన్నారు.

పంట నష్టపోయిన రైతుకు పరిహారం చెల్లించాలి

ఖానాపూర్: గత రెండేళ్లుగా ఆయిల్‌పామ్ సాగు చేసి నష్టపోయిన తమకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. మండలంలోని మస్కాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం రెండో పంటకు ఇచ్చే ఎకరాకు రూ.4,100 సక్రమంగా రావడం లేదన్నారు. అనంతరం ఆయిల్‌పామ్ జిల్లా మేనేజర్ రోహిత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై త్వరలో డీఆర్‌డీఏతోపాటు కలెక్టర్‌కు విన్నవించనున్నట్లు పేర్కొన్నారు.

యాదవ సంఘం కార్యవర్గం

లోకేశ్వరం: యాదవ మండల నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రాజన్న, అధ్యక్షుడిగా రాజేశ్వర్, ఉపాధ్యక్షులుగా నరేశ్, గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా భోజన్న, ప్రచార కార్యదర్శిగా వినోద్, సహాయ కార్యదర్శిగా కృష్ణయాదవ్, జాయింట్ క్యాషియర్‌గా నాగుల రాజు, సోషల్ మీడియా అధ్యక్షుడిగా రాజు, సలహాసభ్యులుగా గంగాధర్, శ్రీకాంత్, రంజిత్, జిల్లా కమిటీ సభ్యులుగా రాసూల్, రమేశ్, తాలుకా కమిటీ సభ్యులుగా రాజు, నర్సయ్య ఎన్నికయ్యారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

ఖానాపూర్: మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బుక్యా రమేశ్‌నాయక్ డిమాండ్ చేశారు. మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో మధుసూదన్‌కు కార్మికులతో కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు.



రైతువేదిక వద్ద ఏర్పడిన లీకేజీ



బట్టిగల్లి చౌరస్తాలో ఏర్పడిన లీకేజీ

పైప్ లీకేజీకి మరమ్మతు ఏది?

కుభీర్: మండల కేంద్రంలో రైతువేదిక వద్ద భగీరథ పైప్‌లైన్ లీకేజీ ఏర్పడి నెల రోజులవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వృథా నీటితో రోడ్డు బురదమయంగా మారడంతో స్థానికులు ఇక్కట్లు పడుతున్నారు. అదేవిధంగా ఎదురుగా ఉన్నా అంగన్‌వాడీ కేంద్రంలోకి నీరు వెళ్లడంతో చిన్నారులు, సిబ్బందికి ఇబ్బందిగా మారింది. అదేవిధంగా బట్టిగల్లి చౌరస్తాలో పైప్ లీకేజీ ఏర్పడి నీరు రోడ్డుపై నిలుస్తోంది. ఈ విషయమై పంచాయతీ ఈవో విజయ్‌ని సంప్రదించగా, పైప్‌లైన్ పైన వేయడంతో వాహనాలు వెళ్తుండడంతో అవి పగిలిపోతున్నాయి. వాటికి వెంటనే మరమ్మతు చేయిస్తామని తెలిపారు.

పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న సత్యనారాయణగౌడ్

సోన్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని కార్యకర్తలకు బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి వి.సత్యనారాయణగౌడ్ సూచించారు. మండల కేంద్రంతోపాటు బొప్పారం, పాక్‌పట్ల గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించారు. పార్టీ నాయకులతో సమావేశమై మాట్లాడారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించాలన్నారు. జెడ్పీటీసీ జీవన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మోహినొద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణ ప్రసాద్‌రెడ్డి, ఆత్మచైర్మన్ గంగారెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, తోట సాయన్న, సాయరెడ్డి, భూమేష్, వేణు ఉన్నారు.

అందుబాటులో శనగ విత్తనాలు

ముధోల్: ముధోల్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో నంద్యాల శనగ- 47 రకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని శాస్త్రవేత్త డా.కె విజయ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. 95 రోజుల పంట కాలం, ఎండుతెగులు కొంతవరకు తట్టుకుని ఎత్తుగా పెరగడం, ఎకరాకు 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని పేర్కొన్నారు. 25 కేజీల బ్యాగ్ రూ. 2500 ధర ఉందని తెలిపారు. కావల్సిన రైతులు నేరుగా వచ్చి కొనుగోలు చేయాలని సూచించారు. వివరాలకు 7337399462 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

బీజేపీకి అవకాశం ఇవ్వండి

- అవినీతి లేని అభివృద్ధి చేసి చూపిస్తా
- నిర్మల్ అభ్యర్థి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



పూజలు చేస్తున్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్‌చైన్‌గేట్: నిర్మల్ నియోజకవర్గ ప్రజలు బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కోరారు. నిర్మల్ పట్టణంలోని వివేకానందచౌక్ నుంచి శివాజీచౌక్ మీదుగా మారెమ్మ టెంపుల్ వరకు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దుకాణాలు, ఇళ్లకు వెళ్లి పేరుపేరునా ఓటర్లను పలకరించారు. తనకు అవకాశం ఇస్తే అవినీతి లేని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. కబ్జాలు లేని నిర్మల్‌గా మారుస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాదం అరవింద్, అయ్యన్నగారి రాజేందర్, ముత్యంరెడ్డి, కమల్ నయన్, శంకర్ పతి, వొడిసెల అర్జున్, అల్లం భాస్కర్, అప్పాల వంశీ, శ్రీ రామోజీ నరేష్, వెంకటేష్, చరణ్ మౌర్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక..

జిల్లా కేంద్రంలోని మహేశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన నాయకులు శనివారం బీజేపీలో చేరారు. వారికి మహేశ్వర్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నిర్మల్ పట్టణం బంగల్‌పేట్, సారంగాపూర్, మామడ, లక్ష్మణచాంద, నిర్మల్ రూరల్, సర్సాపూర్ మండలాలకు చెందిన నాయకులు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో సామ రాజేశ్వర్‌రెడ్డి, మెడిసెమ్మ రాజు, తక్కల రమణారెడ్డి, శ్రీరామోజీ నరేశ్, విజయ్, రాకేశ్, వినోద్, నారాయణ, బాపురెడ్డి, కొంద్రు రాజారెడ్డి, తిరుమలేశ్, రమేష్, శ్రీను ముత్యం, ఆశన్న, సాదీ ముత్యం, గంగారాం, శ్రీనివాస్, శేకర్, గోవర్ధన్, అర్జున్, జంగోళ్ల మహిపాల్, ఎర్రోళ్ల మురళి పాల్గొన్నారు.

'ఎమ్మెల్యేగా విఠల్‌రెడ్డిని గెలిపించండి'



విఠోలిలో ప్రచారం చేస్తున్న రామ్‌రెడ్డి

ముధోల్: ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి చెందిందని రైతుబంధు మండల అధ్యక్షుడు రామ్‌రెడ్డి అన్నారు. మండలంలోని విఠోలి, విఠోలితండా, రాజుతండా గ్రామాల్లో శనివారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విఠల్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్‌ఖాలీద్, నాయకులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పోతన్నయాదవ్, మురళి, బోయిడి అనిల్, శంకర్, నాగేష్‌పటేల్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

తానూరు: వడ్‌గాం, కళ్యాణి, జౌలా(కే) గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు పోతారెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు బాశెట్టి రాజన్న, నాయకులు చంద్రకాంత్ యాదవ్, గంగాధర్, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మణ్ పాల్గొన్నారు.

రొట్టె కాలుస్తా.. కారు గుర్తుకు ఓటెయ్యి

లోకేశ్వరం: హవర్గ, సాథ్గాం గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి తరఫున ప్రచారం నిర్వహించారు. ఓ అవ్వ వద్దకు వెళ్లి నీ రొట్టె కాలుస్తా, నీ కష్టాసుఖాలు పంచుకుంటా' అని కారు గుర్తుకు ఓటేయాలని జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ కోరారు. పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు భుజంగ్‌రావు, బీఆర్ఎస్ మండల కన్వీనర్ శ్యాంసుందర్, ఎంపీటీసీ సభ్యురాలు విజయ ఉన్నారు.

అభివృద్ధి చేశాం..గెలిపించండి

కుభీర్: మండలంలోని చాతా, హల్దా, శివుని, శివుని తండాలు, పార్డి(బి), సుమ్ల గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాలు, తండాల్లో బీఆర్ఎస్ అభివృద్ధి చేసిందని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పార్టీ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, పీఏసీఎస్ చైర్మన్ గంగాచరణ్, మాజీ జెడ్పీటీసీ చవాన్ శంకర్, మండల అధ్యక్షుడు అనిల్, నాయకుడు రమేశ్ ఉన్నారు.

కుంటాల: తెలంగాణలో సంక్షేమం, అభివృద్ధి చూసి ఓటేయాలని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెంచికల్‌పాడ్, విఠాపూర్, పాత,కొత్త వెంకూర్ గ్రామాల్లో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ దత్తాద్రి, సర్పంచులు గల్లాపురం లక్ష్మీ రమేశ్, ప్రదీప్ కుమార్, కిషన్,హైమద్, సింగిల్ విండో చైర్మన్ గజ్జారాం తదితరులు పాల్గొన్నారు.

చాయ్ పోస్తా.. ఓటేస్తవా పక్కా



కుంటాల: మండలంలోని పెంచికల్‌పాడ్ గ్రామంలో శనివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హోటల్‌లో చాయ్ చేసి.. నీకు చాయ్ పోస్తా ఓటెయ్యి పక్కాగా అని ఓటర్లను అభ్యర్థించారు. అలాగే ఆకు తూకం వేసి బీడీ కార్మికులను ఓటేయాలని కోరారు.

పార్టీ కోసం చేసిందేమీ లేదు

- ముధోల్‌లో బీజేపీకి సొంత ఓటు బ్యాంకు
- జిల్లా ఇన్‌చార్జి మల్లారెడ్డి



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా ఇన్‌చార్జి మల్లారెడ్డి

భైంసాటౌన్: బీజేపీకి పి.రమాదేవి చేసిందేమీ లేదని, ఆమె పార్టీలోకి చేరకముందే ముధోల్‌లో బీజేపీకి సొంత ఓటు బ్యాంక్ ఉందని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జి మల్లారెడ్డి అన్నారు. పట్టణంలోని ఎస్ఎస్. కాటన్‌లో శనివారం మాట్లాడారు. బీజేపీ తనకు అన్యాయం చేసిందని రమాదేవి ఆరోపించడం సరికాదన్నారు. వేరే పార్టీ నుంచి వచ్చిన అభ్యర్థికి టికెట్ ఇచ్చామని చెబుతున్న ఆమె టీడీపీ నుంచి వచ్చిన విషయం మర్చిపోవద్దన్నారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయినా, జిల్లా అధ్యక్షురాలిగా పార్టీ ఆమెకు సముచిత స్థానం కల్పించిందన్నారు. టికెట్ కేటాయించలేదని తొందరపాటుతో రాజీనామా చేశారన్నారు. బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి చేరికలు తట్టుకోలేక బీజేపీ అభ్యర్థిని ఓడించాలనే కుట్రతో ఆమెను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారని ఆరోపించారు. గత మున్సిపల్ ఎన్నికల మాదిరిగానే రానున్న ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. పార్టీ గెలుపు గుర్రాలకే టిక్కెట్లు కేటాయించిందని, ముధోల్ నియోజకవర్గంలో రామారావుపటేల్ గెలుపు ఖాయమన్నారు. సమావేశంలో పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసమ్మె రాజు, పడిపల్లి గంగాధర్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు రవి పాండే, నారాయణ్‌రెడ్డి, తాలోడ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



కడెం: వేడుకల్లో బోయ కులస్తులు

కుంటాల: మండలంలోని ఓలా గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి బోయ సంఘ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. అధ్యక్షుడు గిరాతి సాయన్న, ఉపాధ్యక్షుడు రాసూరి గజ్జారాం, కోశాధికారి వెంకటరమణ, శ్రీధర్, రఘురాం, చరణ్, గజ్జారాం, అక్షయ్, హరీశ్, రాములు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా నుంచి ప్రధాన వీధుల గుండా శివాజీనగర్ కాలనీలోని మహాలక్ష్మి ఆలయం వరకు వాల్మీకులు ఊరేగింపుగా ర్యాలీని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు నారాయణ, శేఖర్, చందు, శ్రీనివాస్, సురేష్, నవీన్, జనార్దన్, కృష్ణ, బీమేశ్, రాజేందర్, రాజేందర్ ఉన్నారు.

తానూరు: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి చిత్రపటాలకు పూజలు చేశారు. రాములు, పండరి, సాయినాథ్, యోగేశ్, భూమన్న, లక్ష్మణ్, పోశెట్టి ఉన్నారు.

కడెం: మండలంలోని పెద్దబెల్లాల్ పంచాయతీ పరిధి మొర్రిగూడెంలో వాల్మీకి బోయ సంఘం నాయకులు వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేశారు. రామాయణం రచించిన వాల్మీకి ఆదర్శప్రాయుడని అన్నారు. నాయకులు తాటికొండ వెంకటేశ్, తక్కల్ల మహేశ్, సాదు సత్తన్న, రాజేశ్, శ్రీనివాస్, మల్లేశ్, మధున రాజు ఉన్నారు.

దస్తురాబాద్: మండలంలోని దేవునిగూడెంలో వాల్మీకి జెండాను బోయ సంఘం ఆధ్వర్యంలో ఎగురవేశారు. అనంతరం గుడి నిర్మాణానికి భూమిపూజ చేశారు.

అడెల్లి ఆలయం మూసివేత

సారంగపూర్: చంద్రగ్రహణం నేపథ్యంలో శ్రీఅడెల్లి మహాపోచమ్మ ఆలయాన్ని శనివారం మధ్యాహ్నం 12:30 గంటలకు మూసివేశారు. ఆదివారం ఉదయం 8:30 గంటల వరకు ఆలయం మూసి వేస్తున్నట్లు ఈవో రవికిషన్, ప్రధాన అర్చకుడు శ్రీనివాసశర్మ తెలిపారు. అనంతరం తిరిగి ఆలయాన్ని ఉదయం 8:40 గంటలకు సంప్రోక్షణ, పూజా కార్యక్రమాలు నిర్వహించాక తెరుస్తామన్నారు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని కోరారు.

కుంటాల: మండలంలోని కల్లూర్ సాయిబాబా ఆలయాన్ని శనివారం మూసివేశారు. రాత్రి 11:06 నుంచి 2:30 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుందని అర్చకులు పేర్కొన్నారు. ఉదయం 4:30 గంటలకు సంప్రోక్షణ అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తామని అర్చకులు రమేశ్, సాయికృష్ణ, మాధవ్, వసంత్ తెలిపారు.

కాంగ్రెస్ పాలనలో రైతు సంక్షేమం

- ఎమ్మెల్యే రేఖానాయక్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేఖానాయక్

ఖానాపూర్: కాంగ్రెస్ పాలనలో రైతు సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. పట్టణంలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఖానాపూర్ నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ మిత్రుడు బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్‌నాయక్‌ని తీసుకువచ్చి ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. అతని రాకతోనే దళితబంధు, బీసీబంధు నిలిచిపోయిందన్నారు. ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయలేదని, కొత్త పెన్షన్‌లు ఇవ్వలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఖానాపూర్, ఆసిఫాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో ఎన్ని సభలు పెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి పరాభవం తప్పదన్నారు. సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దయానంద్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చిన్నం సత్యం, నాయకులు జంగిలి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

సదర్మాట్ ప్రత్యేక కాలువ ఏర్పాటేది?



మాట్లాడుతున్న రాథోడ్ రమేశ్

ఖానాపూర్: ఖానాపూర్, కడెం మండలాల రైతుల సదర్మాట్ ప్రత్యేక కాలువ బీజేపీతోనే సాధ్యమని మాజీ ఎంపీ, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాథోడ్ రమేశ్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో సదర్మాట్ ప్రత్యేక కాలువ ఏర్పాటు కోసం సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఖానాపూర్ మండలంలో నిర్మించాల్సిన బ్యారేజీని ప్రభుత్వం మామడ మండలానికి తరలించడంలో రహస్యం ఏమిటో ప్రజలకు చెప్పాలన్నారు. నిజాయతీపరుడిగా పేరు ఉన్న మంత్రి హరీశ్‌రావు సైతం కేసీఆర్, కేటీఆర్ మాటలు విని ప్రగల్బాలు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని ఆసుపత్రుల్లో వసతులు లేక రోగులు అల్లాడుతున్నారని తెలిపారు. మంత్రి కేటీఆర్ తన మిత్రుడిని గెలిపించాలని ప్రగల్బాలు పలుకుతున్నారని, ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు చెప్పాలన్నారు. ఎన్ఆర్ఐ దండె విఠల్‌కు ఇన్‌చార్జి ఇచ్చినంత మాత్రాన ఈ ప్రాంతంలో సమస్యలు పరిష్కారం కావన్నారు. మంత్రి ఐకేరెడ్డి అటవీ అనుమతులు, ఆలయాల అభివృద్ధి తన సొంత నియోజకవర్గానికే చేస్తున్నారని అన్నారు. సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ మహేందర్, పట్టణ అధ్యక్షుడు సంతోష్, నాయకులు గడ్డం రవీందర్, లాండేరి కిషన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు గుడ్‌బై



రాజీనామా పత్రం చూపుతున్న రాజూర ఎంపీటీసీ నర్సవ్వ, ఉప సర్పంచ్ ప్రవీణ్

లోకేశ్వరం: మండలంలోని రాజూర ఎంపీటీసీ సభ్యురాలు నర్సవ్వ, మాజీ సర్పంచ్ ఒరికే పోతన్న, ఉప సర్పంచ్ ప్రవీణ్, వార్డు సభ్యురాలు సరస్వతి శనివారం బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలో ఏపార్టీలో చేరేది వెల్లడిస్తామని తెలిపారు. రాజీనామా పత్రాన్ని బీఆర్ఎస్ అధిష్టానానికి పంపనున్నట్లు పేర్కొన్నారు.

సంక్షిప్తంగా

ముగిసిన ఆలయ వార్షికోత్సవం

ఖానాపూర్: మండలంలోని సుర్జాపూర్ గ్రామంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వర ఆలయ వార్షికోత్సవం శనివారంతో ముగిసింది. యజ్ఞాచార్యులు చక్రపాణి నర్సింహమూర్తి, అర్చకుడు కోటపల్లి అనిశ్ బృందం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన రథోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు

గోండుగూడలో వైద్యశిబిరం

దస్తురాబాద్: మండలంలోని మున్యాల గోండుగూడలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యసిబ్బంది 56 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యవిస్తరణ అధికారి వేణుగోపాల్, హెల్త్ అసిస్టెంట్ మల్లేశం పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

దస్తురాబాద్: మండల కేంద్రంలో శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎంపీపీ కిషన్, జెడ్పీటీసీ సంతపురం శారద వాహనాలను తనిఖీ చేసినట్లు ఎస్సై ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. పోలీసు సిబ్బంది శ్రావణ్, సురేందర్, రవి, దయాకర్ ఉన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

సారంగపూర్: మండలంలోని స్వర్ణ, జౌళి గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి అల్లోల మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులతో సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా మండల కన్వీనర్ మాధవరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, నాయకులు నల్ల వెంకట్రామిరెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

సోన్: మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో శనివారం కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ నిర్మల్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచాడి శ్రీహరిరావు కూతురు మాధురి శనివారం కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటా ప్రచారం చేశారు. పార్టీ ఆరు గ్యారంటీ హామీలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. మాదాపూర్ సర్పంచ్ రాజనర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ గడ్డం స్వామి ఉన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

లక్ష్మణచాంద: కార్యకర్తలకు అండగా ఉంటామని బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పొట్టపెల్లి(కే) గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు తొడిశెట్టి గంగారాం ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న సురేందర్‌రెడ్డి శనివారం ఆయన్ను పరామర్శించారు. కృష్ణారెడ్డి, రాజు, చిన్నారెడ్డి, నరేశ్, రవీందర్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సారంగపూర్: మండలంలోని ధని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు, సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు గుర్రం శేఖర్ తల్లి ఇటీవల మృతిచెందింది. రాష్ట్రమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంద్రకరణ్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ మండల కన్వీనర్ మాధవరావు, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సోన్: మండల కేంద్రంలో ఇటీవల పలువురు వివిధ కారణాలతో మృతిచెందారు. బీఆర్ఎస్ కార్యకర్త రాము తల్లి పుష్పాబాయి మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని మంత్రి ఐకేరెడ్డి పరామర్శించారు. అదేవిధంగా పోశెట్టి, భీమేశ్ మృతిచెందగా ఆ కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి వి.సత్యనారాయణగౌడ్, జెడ్పీటీసీ జీవన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి, మోహినొద్దీన్ ఉన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

భైంసాటౌన్: డా కిరణ్ కొమ్రేవార్‌కు ముధోల్ టికెట్ కేటాయించకుండా కాంగ్రెస్ నమ్మకద్రోహం చేసిందని ఆయన అనుచరులు ఆరోపించారు. కిరణ్‌కు టికెట్ కేటాయించలేదని శనివారం భైంసాలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో అక్కాపూర్ గ్రామానికి చెందిన 32 మంది వివిధ పార్టీల నాయకులు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. యువ నాయకుడు అల్లోల గౌతమ్ రెడ్డి వారికి కండువాలు కప్పారు.

ఉట్నూర్ సభకు తరలిన నాయకులు

దస్తురాబాద్/కడెం/ఖానాపూర్: ఉట్నూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్ ఆధ్వర్యంలో గ్రామాల నుంచి పార్టీ నాయకులు ప్రత్యేక వాహనాల్లో వెళ్లారు.

జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 67వ ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం అండర్-14, 17 బాల, బాలికల జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలను ఎస్సై రవీందర్ ప్రారంభించారు. సుమారు 400 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. 100, 200, 400, 800, 1500 మీటర్ల పరుగు పందెంలో పాఠశాలలకు చెందిన 34 మంది క్రీడాకారులు జోనల్ స్థాయికి ఎంపికైనట్లు పీడీ దర్శనం దేవేందర్ తెలిపారు. ఎస్జీఎఫ్ జిల్లా సెక్రటరీ రమణారావు, పెటా సంఘం జిల్లా సెక్రటరీ భోజన్న, పాఠశాల హెచ్ఎం కిషన్‌రావు, ఉపాధ్యాయులు చాట్ల భూమేష్, రమణారావు, పీఈటీలు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాలు

లోకేశ్వరం: మండల కేంద్రంలోని రామకృష్ణ పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగు,రంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆడిపాడారు.